దొరికిన ఉత్తరంనుండి :

G. RADHAKRISHNIA..
VETAPALEM

# ★ 'మీ కొక ఆడుబిడ్డ పుడుతుంది నా పేరు పెడతారు'

సముద్రపు
శ్రీ మహావిష్ణు

శ్రీరంగం విశాఖపట్టణం క్రొత్త ఉద్యోగంలో చేరడానికి వెళ్లాడు. అదివరకే యిల్లు కుదిరి యుండటంచేత సరాసరి సామానుతో దిగి, సామానులు సర్దుకుంటున్నాడు, అలమారు బూజు దులుపుతుంటే, 'శ్రీరంగంగారికి', అను అడ్రసుతో ఒక పోస్టుకవరు కన్పించింది. దానిమీద పూర్తి అడ్రసు లేదు. ముద్రకూడ లేదు. ఆతృతతో విప్పాడు.

ప్రియమయిన శ్రీరంగంగారికి,

నమస్కారములు.

నన్నీపాటికి మీరు పూర్తిగ మరచిపోయే యుంటారు. మీ ఉత్తరం అందితే చదువుకుని చాల ఆశ్చర్యపడతారు కూడాను. రెండు నెలల క్రితం కాకినాడలో నున్నారని తెలిసినది. అప్పుడే వచ్చి మీ దర్శనంచేసి హృదయభారం తీరేటట్లు నా కష్టాలన్నీ చెప్పుకుని క్షమాపణ వేడుకుందామనుకున్నాను. చాల చిక్కులలో నుండుటవల్ల రాలేకపోయాను. ప్రస్తుతం మీరు మద్రాసులో నున్నారనియు త్వరలో వివాహం చేసుకోబోతున్నారనియు తెలిసింది. గాని పూర్తి అడ్రసు తెలియదు. ఈ ఉత్తరం మీ కందేటట్లు చేయగలనో లేదో.

మొదట మిమ్మల్ని ఏలూరులో అక్కయింటి దగ్గర చూశాను. ఇదివరకెరగకపోయినప్పటికీ మీతో మాట్లాడా లనిపించింది. అనవసరముగా కల్పించుకుని నేనే మాట్లాడాను. మీరుకూడ నా యందెంతో శ్రద్ధతో మాట్లాడారు. ఆ రాత్రి అక్క మీరు బి.ఏ. చదువుతున్నారనియు, చాల మంచివారనియు చెప్పింది. నేను తెలియకుండానే చాల ఆనందం అనుభవించాను. రెండవరోజు ఉదయం మీ ఇంటికి వచ్చాను. మీ రప్పుడే బందరు వెళ్ళిపోయినట్లు మీ అమ్మగారు చెప్పారు. నా కాళ్ళు విరిగిపోయినట్లయి అక్కడే అరుగుమీద కూలబడ్డాను. ఏదో పోగొట్టుకున్నట్లనిపించింది. మీమీద చాల కోప మొచ్చింది.

స్కూలుకు వెళ్ళి చేరాలన్నమాటే గాని చదువ బుద్ధి పుట్టేదికాదు. ఆ సమయాన మీరు జ్ఞాపకమొచ్చేవారు మీకు ఉత్తరం వ్రాయా లనిపించేది. కాలేజీకి రెండు ఉత్తరాలు వ్రాశాను కూడాను. మీ దగ్గరనుండి జవాబు రాకపోయినా నాకు నిరాశ కలిగింది కాదు.

వేసవికాలపు సెలవుల్లో ఏలూరు వద్దామనుకున్నాను. అక్క సెలవుపెట్టి ఇంటికి వచ్చుటచే అవకాశం కలుగలేదు. నాన్న నా వివాహం తలపెట్టారు, ఏలూరులో తనకు తెలిసినాయన ఉన్నారని, ఈ సంవత్సరమే బి.ఏ., పాసయినారని, మంచివారనీ నాన్నతో చెప్పింది అక్క. మీరేనని నా కర్థమయింది, అపారమగు ఆనందం అనుభవించాను. ఎన్నో కోరికలు మొలకెత్త నారంభించినయి. సిగ్గువిడచి త్వరగా కానీయండని అక్కతో అన్నాను. నువ్వాయన్ని ప్రేమిస్తున్నావని నేను మొదటనే తెలుసుకున్నానని నవ్వింది అక్క. మీకని చాల జేబురుమాళ్ళు కుట్ట మొదలుపెట్టాను.

లక్ష్మణరావు అకస్మాత్తుగా మా ఇంటికొచ్చాడు ఒకరోజు. మీ దగ్గరబంధువగుటచే అతన్ని గురించి వేరే వ్రాయనవసరం లేదు. మిల్టరీకి వెళ్ళి అయిదుసంవత్సరము లయింది. అతని మాటే మరచిపోయాను. రిలీజు అయినా వెంటనే నన్ను చూడ్డానికి వచ్చానని చెప్పాడు. "అయిదుసంవత్సరాలయిన తర్వాతకూడ నన్ను జ్ఞాపక ముంచుకున్నాడంటే నా కాశ్చర్యం కలిగింది. ఈ అయిదు సంవత్సరాలుకూడ నన్ను గురించి ఆలోచిస్తూనే ఉన్నానని చెప్పడంతోనే మా పూర్వపు స్నేహం జ్ఞాపకవచ్చింది. అక్క, అన్న, నాన్నకూడ అతన్ని గౌరవించారు.

లక్ష్మణరావు అక్కగారింటిలో పనిచేస్తుండేవాడు. నేను [illegible] ఫేలయి ఒక్క సంవత్సరం అక్కగారింట్లోనే ఉన్నా. అక్కను, అక్కా, అని పిలిచేవాడు. అయినో క్లాసువకూ

ఆనందవాణి

పోస్టుబాక్సు నెంబరు

**1583**

చందాదారులు, వ్యాసకర్తలు, ఏజెంట్లు తాము ఆనందవాణికివ్రాసే ఉత్తరాల చిరునామాలో పై నెంబరును తప్పక ఉదాహరించవలెను. లేనిచో మాకు ఆ జాబులు చేరడంలో ఆలస్యం జరగవచ్చు.

—మేనేజరు


చదివాడు. ప్రతివిషయంలోను నాకు సాయపడేవాడు. పోస్టాఫీసునుంచి ఉత్తరాలు తెచ్చేవాడు. బడ్లలో పోటేసేవాడు. అక్క బయటపనిమీద వెళితే నాకు సహవాసంగా వుండేవాడు. అక్క మా విషయంలో ఏమీ అభ్యంతరం చెప్పేది కాదు. మేము స్నేహితులమయ్యాము. అక్క లేనప్పుడు పాటలు పాడుకునేవాళ్ళం ఆడుకునేవాళ్ళం. రాత్రులు ఇద్దరం కలసి సినిమాలకు, నాటకాలకు వెళ్ళేవాళ్ళం. అక్క లేని రాత్రులు ఒంటరిగా ఉండేవాళ్ళం. అప్పుడప్పుడు లక్ష్మణరావు నా ప్రక్కలోకొచ్చి పడుకునేవాడు. నా కెంతో బాగుండేది.

నేను తిరిగి నా ఉద్యోగంలో చేరాను. లక్ష్మణరావు మిలిటరీ కెళ్ళాడని తెలిసింది. ప్రయత్నించినా, [illegible] అడ్రసు దొరకలేదు. [illegible]

చిన్ననాటి స్నేహం నేనంటే ఎంతో ప్రేమ. మా వివాహానికి తల్లిదండ్రులు ఇష్టపడరని తెలుసు. లక్ష్మణరావు మిలిటరీనుండి చాల డబ్బు తెచ్చాడు. మేము ఒకరాత్రి విశాఖపట్టణం వెళ్ళిపోయాం. చేతినిండా డబ్బు ఉంది. నా మెడలో నాలుగు వేలవరకూ నగలున్నాయి. ఒకఇల్లు అద్దెకు తీసుకున్నాం. జీవితం ఆనందమయంగా తోచింది.

లక్ష్మణరావు మిలిటరీ ఇంజనీరింగు డిపార్టుమెంటులో ఉద్యోగంలో చేరాడు. నెలకు రు. 30 లు వచ్చేవి. సంవత్సరం గడచిపోయింది. నాకు నాలుగోనెల గర్భిణీ పోయింది. ఇదివరకు ఉత్సాహం శక్తి, నాలో సన్నగిల్లినయి. లక్ష్మణరావు నా మీద అంత సానుభూతితో నున్నట్లు కనిపించలేదు. చాల కటువుగా మాట్లాడేవాడు. కోపం వచ్చినపుడు బూతులుకూడ వదలేవాడు. చాల బాధపడేదాన్ని.

ఒకనాడు అక్క దగ్గరనుండి ఉత్తరం వచ్చింది. అది ఇంగ్లీషులో ఉంది. విప్పి చదువుతుండగా వచ్చాడు. ఎవడు రాశాడిది అన్నాడు చూచీ చూడ్డంతోనే. అక్క అన్నాను అంతలోనే కోపపడిపోయాడు. 'నాకు తెలుసునులే శ్రీరంగం కాదా' అన్నాడు. కాదన్నాను. కావలిస్తే చదవమని ఇవ్వబోయాను. ఇంగ్లీషు రాదని హేళనా, అని కూర్చున్నదాన్ని క్రిందకు లాగాడు. అంత మూర్ఖుడనుకోలేదు. చేతికొచ్చినట్లల్లా బాదాడు. ఆ రాత్రి జ్వరమొచ్చింది. ఉదయం లేచి చూసేసరికి లక్ష్మణరావు లేడు. మెడలో నగలు లేవు. పెట్టెలు లేవు. మోసగించాడు. తగిన శాస్తి జరిగింది.

చాల వ్యథపడ్డాను. తల్లిదండ్రుల ముఖం చూడలేను. నేను చదువుకున్న పశువును. పోయినవాడు మీ పేరు జ్ఞాపకం చేస్తూపోయాడు. మీ విషయం అతని కెలా తెలిసిందా అని ఆశ్చర్యపడ్డాను.

మెడికల్ కాలేజీలో టైపిస్టుగా చేరాను నెలకు రు. 60 ఇస్తుండేవారు బాగా జరిగిపోయేది. ఆఫీసులో గుమస్తా ఉండేవాడు. కాకినాడనుండి వచ్చాడు. అదృష్టవంతులను. అతనిదగ్గరనుండే మీ విషయం తెలుసుకున్నాను వెంటనే వచ్చి మీ పాదములపై బడి క్షమపణ వేడుకుందామనుకున్నాను. శరీరంలో ఏదో పెద్దజబ్బు ప్రవేశించినట్లు తెలుసుకున్నాను నాటికి నేను జబ్బుపడిపోతున్నాను. రాలేకపోయాను.

మీరు మద్రాసు వెళ్ళారని చెప్పారు ఆఫీసు గుమస్తా. పూర్తి అడ్రసు అడిగాను తెలియదన్నాడు. 15 రోజులనుండి ఆఫీసు కెళ్ళటంలేదు. లేవలేకపోతున్నాను. చూసేవారు లేరు. పలకరించేవారు లేరు. ఇంటిఅవిడే అప్పుడప్పుడూ వచ్చి

## —కొత్తమాదిరి యంత్రరంపం—



ఈ రంపం కర్రను ఎక్కువగా రద్దుపోనీయదు. బ్రిటన్‌లో ఇటీవల విరివిగా ఉపయోగింపబడుతూ ఉంది.

చూచిపోతుంది. అక్కడ రాస్తే వచ్చి సాయపడుతుంది. రాయలేను అక్క 8వ తరగతి చదివింది ట్రయినింగు అయింది ముగ్గురుపిల్లలు. నేను ఇంటర్ పాసయ్యాను. ఈ నరకం అనుభవిస్తున్నాను.

ఇక ఎక్కువరోజులు బ్రతుకలేనని అధైర్యం కలిగింది అస్తమానూ మీ చే మనస్సులో తలుస్తున్నాను. క్షమించగోరాను మిమ్మల్ని ప్రేమిస్తాను. ఒకటే మాత్రం తృప్తిగా ఉంది. మన వివాహం జరిగిన తరువాత లక్ష్మణరావు వచ్చి, నా విషయంలో ఏదన్నా జరిగితే మీ కంటె బాధపడే వారో. ఆఫీసుకు వస్తూ చెప్పేవాడు మీరొక అమ్మాయిని ప్రేమించారట ఎప్పుడూ ఏవో ఉత్తరాలు వ్రాస్తుండేవారట బ్రతికుంటే ఎట్లయినా వచ్చి మీ వివాహం చూచి ఆనందిస్తాను. చచ్చిపోతే... నాకు తెలుసు వివాహమయిన మొదటి సంవత్సరమే మీకొక ఆడబిడ్డ పుడుతుంది. నా పేరు పెడతారు, చనిపోయినా నేను తెలుసుకుని ఆనందిస్తాను.

నమస్కారములతో

అగ్నెస్

ఈ ఉత్తరం ముగించి శ్రీరంగం కదలలేకపోయాడు. అతనికేదో పూర్వస్మరణ కలిగింది కళ్ళవెంట నీళ్లు రాలినయి. తొట్రుపాటుతో ఇంటివాళ్ళనడిగాడు 'ఈ యింటిలో ఒకావిడ ఉండేది, పాపం, చాల మంచిది, ఎవ్వరూ లేరు రెండునెలల్నుంచీ మలేరియాతో బాధపడి, పదిరోజుల క్రితమే ఆసుపత్రి కెళ్ళింది' అన్నది ఆవిడ. అట్లాగే ఆసుపత్రికి పరుగెత్తాడు శ్రీరంగం మలేరియా వార్డు సమీపించి 'అగ్నెస్' అన్నాడు. 'అదుగో ఇప్పుడే తీసుకెళుతున్నారని చూపింది నర్సు. వెనుదిరిగి చూశాడు. ఇద్దరే మోసుకుపోతున్నారు చాపలో కట్టి, శ్రీరంగం అక్కడే కూలబడ్డాడు.